నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

**నీలగిరి నిత్యపద్యం**

దత్తపది:-
పదము, పాదము, నాదము,మోదము

ఆటవెలది
(పదము) పదము కలిసి వరుసగా కూర్చగా
(పాదమౌ)ను గదర పద్యమందు
(నాదమిం)తగూర్చ నదియును పాటయై
(మోదమొం)దు జనుల హృదయమందు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

సంచిక : 332 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 24-03-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

# కొవిడ్ తరహాలో సిద్ధం కావాలి!



## పశ్చిమాసియా యుద్ధంతో ఈ వేసవిలో భారత్‌కు సవాలే

- చర్చలు, దౌత్య మార్గాలే యుద్ధ ముగింపునకు పరిష్కారం
- లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఏర్పడిన క్లిష్టమైన ప్రపంచ పరిస్థితులు చాలా కాలం పాటు కొనసాగే అవకాశం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం తెలిపారు. కొవిడ్-19 మహమ్మారి సమయంలో దేశం ఐక్యంగా నిలబడినట్లే ఇప్పుడు కూడా సంసిద్ధంగా, ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

-మిగతా 2 లో

### మాది గుడ్ గవర్నెన్స్ కాదు...
# స్మార్ట్ గవర్నెన్స్

## హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి



- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

-మిగతా 2 లో

### యుద్ధానికి
# బ్రేక్



- ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజుల పాటు దాడులు వాయిదా
- సామాజిక మాధ్యమాల్లో అమెరికా అధ్యక్షుడి పోస్ట్
- నమ్మలేం.. చర్చలే జరగలేదు : ఇరాన్ ప్రకటన
- పెదవి విప్పని ఇజ్రాయిల్... దాడులు కొనసాగింపు

2 లో



### సకాలంలో ఉద్యోగులకు
# జీతాలు చెల్లింపు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు

-మిగతా 2 లో

## 2011 సెన్సస్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు!..



- చట్ట సవరణకు కేంద్రం కసరత్తు వచ్చే వారం రాజ్యసభలో సవరణ బిల్లు
- 2029 కన్నా ముందే అమలు చేసేందుకు యోచన

2 లో

## ఇరాన్‌పై ప్రేముంటే అక్కడికే వెళ్లిపోండి'..

- షియా ముస్లింలకు పాక్ ఆర్మీ చీఫ్ హెచ్చరిక..!

2 లో






### బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో
# మాటల యుద్ధం

- అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు
- హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు

-మిగతా 2 లో



# మీ దయను ఎన్నటికీ మరువం..

- కశ్మీరీల మానవతా సాయంపై ఇరాన్ స్పందన
- మహిళలు తమ వ్యక్తిగత బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలను విరాళం
- భరణాలతో పాటు సాంప్రదాయ రాగి వస్తువులు, పశువులను కూడా విరాళంగా అందచేత

శ్రీనగర్:
యుద్ధ పీడిత ఇరాన్‌కు విరాళాలు అందజేసేందుకు కశ్మీర్ ప్రజలు ముందుకు వచ్చారు. పశ్చిమ ఆసియాలో సంఘర్షణ కారణంగా ఇరాన్‌లో ప్రభావితమైన ప్రజలకు మద్దతుగా బుద్గామ్, బారాముల్లా జిల్లాల్లో మానవతా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈద్ వేడుకల తర్వాత షియా ప్రాబల్య ప్రాంతాల వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించారు. కశ్మీర్ ప్రజలు కేవలం డబ్బు మాత్రమే కాకుండా, బంగారం, వెండి ఆభరణాలతో పాటు సాంప్రదాయ రాగి వస్తువులు, పశువులను కూడా విరాళంగా అందించారు. కాగా, చాలా మంది మహిళలు తమ వ్యక్తిగత బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలను విరాళంగా అందజేశారు. ఒక కశ్మీరీ వితంతువు తన భర్త జ్ఞాపకార్థం 28 ఏళ్లుగా దాచుకున్న బంగారు జ్ఞాపికను విరాళంగా ఇచ్చింది. పిల్లలు కూడా తమ పొదుపు, ఈద్ డబ్బును విరాళంగా ఇచ్చారు. ఇరాన్‌లో సహాయక చర్యల కోసం తన ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తానని బుద్గాం ఎమ్మెల్యే ముంతాజిర్ మెహదీ ప్రకటించారు. మరోవైపు కశ్మీర్ ప్రజలు అందజేసిన విరాళాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం సోషల్ మీడియాలో షేర్ చేసింది.

-మిగతా 2 లో

### పలు కీలక బిల్లులను ఆమోదించిన
# క్యాబినెట్!

## పలు బిల్లులపై చర్చించిన మంత్రివర్గం

- గిగ్ వర్కర్లకు రోణగా బిల్లు తెచ్చే ప్రతిపాదన
- మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం
- అడ్వకేట్స్ రక్షనకు చట్టం రూపొందించే ఆలోచన
- సిఎం రేవతం అధ్యక్షతన కేబినేట్ భేటీలో పలు నిర్ణయాలు

హైదరాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టాలసిన మొత్తం 10 కీలక అంశాలపై కకేబినేట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సభలో ప్రవేశపెట్టాల్సిన మూడు ముఖ్య బిల్లులపై కేబినెట్ సభ్యులు సమగ్రంగా చర్చించారని సమాచరం. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం

-మిగతా 2 లో



## కొవిడ్ తరహాలో సిద్ధం కావాలి!

మొదటి తరువాయి

లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ ఇంధనం, ఎరువులు, జాతీయ భద్రత, దేశంలోని ఇతర రంగాలు, పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయులపై యుద్ధ ప్రభావానికి సంబంధించిన ఆందోళనలను ప్రస్తావించారు. పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకరమని అన్నారు. యుద్ధంతో తీవ్ర పర్యవసనాలు ఎదురు కానున్నాయని, దీర్ఘ కాలిక ప్రభావానికి భారత్ సంసిద్ధం కావాలన్నారు.'యుద్ధంతో మొదలయ్యే మరో సవాల్.. భారత్‌లో వేసవి మొదలుకానున్నది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతల పెరుగుదలతో విద్యుత్తుకు డిమాండ్ పెరగనున్నది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని పవర్ ప్లాంట్లలో తగినన్ని బొగ్గు నిల్వలు ఉన్నాయి' అని ప్రధాని పేర్కొన్నారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని, మరో 65 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెట్రోలియం నిల్వలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. ఇవి గాకుండా దేశీయ చమురు కంపెనీల వద్ద కూడా నిల్వలు ఉన్నాయని ప్రధాని చెప్పారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత పార్లమెంట్ నుంచి ప్రపంచానికి ఒకే గొంతుక వెళ్లాలని పిలుపునిచ్చారు.

## సకాలంలో ఉద్యోగులకు జీతాలు చెల్లింపు

మొదటి తరువాయి

ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.

మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

## పలు కీలక బిల్లులను ఆమోదించిన క్యాబినెట్!

మొదటి తరువాయి

సాయంత్రం జరిగింది. రాష్ట్రంలో సుమారు 3 నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరేలా ఈ బిల్లును రూపొందించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లులో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోర్ అర్బన్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ కొనసాగినట్లు సమాచారం. మొత్తంగా ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.విద్వేషపూరిత ప్రసంగాలు.. నేరాల నిరోధక బిల్లు, తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు, తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లులకు ఆమోదం తెలిపింది. ఎల్అండ్‌టీ నుంచి మెట్రో స్వాధీన పక్రియ వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం తరఫున లావాదేవీల నిర్వహణ బాధ్యతను హెచ్ఎంఆర్ఎల్‌కు అప్పగించింది. కులగణనపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీ ఇచ్చిన నివేదికకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నిపుణుల కమిటీ నివేదికను పరిశీలించే బాధ్యత క్యాబినెట్ సబ్‌కమిటీకి అప్పగించింది. రోహిత్ వేముల చట్టం విధివిధానాల కోసం సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ తీర్మానించింది. ఈ కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కమిటీ సభ్యులుగా మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ వ్యవహరించనున్నారు.

## మీ దయను ఎన్నటికీ మరువం..

మొదటి తరువాయి

ఇరాన్ పునర్నిర్మాణం కోసం డబ్బు, ఆభరణాలను విరాళంగా ఇచ్చిన భారతీయుల 'దయ', 'మానవత్వానికి' కృతజ్ఞతలు తెలిపింది. 'మానవతా మద్దతు, హృదయపూర్వక సంఘీభావంతో ఇరాన్ ప్రజలకు అండగా నిలిచిన కశ్మీర్ ప్రజలకు మేం హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ దయ ఎప్పటికీ మరిచిపోలేం. భారత దేశానికి ధన్యవాదాలు' అని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది. అయితే ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ప్రభావిత ప్రజలకు సహాయం కోసం భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం వారం కిందటే సోషల్ మీడియాలో బ్యాంకు ఖాతా వివరాలను షేర్ చేసింది. ఇరాన్ రాయబార కార్యాలయంతో పాటు అధికారిక సహాయక సంస్థల ద్వారా సేకరించిన విరాళాలు అవసరమైన వారికి పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రభావిత ఇరాన్ ప్రజలకు మద్దతుగా భారత్ నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి.

## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

మొదటి తరువాయి

చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు. షిప్పింగ్ చార్జీలు, గోదాం ఛార్జీలు చార్జీలన్నీ ఫిలిప్పైన్స్ చూసుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజ కొంటున్నామని చెప్పారు. గత సర్కార్ కంటే ఎక్కువగా రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు.

# యుద్ధానికి బ్రేక్

- -- ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజుల పాటు దాడులు వాయిదా
- -- సామాజిక మాధ్యమాల్లో అమెరికా అధ్యక్షుడి పోస్ట్
- -- నమ్మలేం.. చర్చలే జరగలేదు : ఇరాన్ ప్రకటన
- -- పెదవి విప్పని ఇజ్రాయిల్... దాడులు కొనసాగింపు



**వాషింగ్టన్ :**
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధంలో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఇరాన్‌తో రెండు రోజులుగా సానుకూలంగా చర్చలు జరుగుతున్నాయి. అందువల్ల ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నాం.' అంటూ సోషల్ మీడియాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన పోస్టు కలకలం రేపింది. 'హార్ముజ్ జలసంధిని తెరవకపోతే ..' అంటూ ఆయన విధించిన డెడ్‌లైన్ మరి కొన్ని గంటల్లో ముగియనుండటంతో ఏ క్షణమైనా భీకర దాడులు ప్రారంభమవుతాయని ప్రపంచమంతా ఆందోళన చెందుతున్న సమయంలో ఈ పోస్ట్ వెలువడింది. ట్రంప్ సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్'లో ప్రత్యక్షమైన ఈ పోస్ట్ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సోమవారం సాయంత్రం ఈ ప్రకటన చేసిన తరువాత మూడుసార్లు విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఒక కీలకమైన నేతతో మాట్లాడుతున్నామని, మంచి డీల్ కుదురుతుందని, ఇజ్రాయిల్‌కు కూడా ఈ డీల్ నచ్చుతుందని చెప్పారు. అయితే, చర్చలే జరగలేదని, అటువంటి అవకాశమే లేదని ఇరాన్ ప్రకటించడంతో ట్రంప్ చేసిన ఈ ప్రకటనల వెనుక మతలబేంటన్న దానిపై రకరకాల విశ్లేషణలు వెలువడ్డాయి. ట్రంప్ మరో గేమ్‌కు తెరతీశారా... అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తగ్గట్టే ట్రంప్ పోస్ట్‌పై అమెరికా నుండి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడులు కొనసాగించింది. ట్రంప్ ప్రకటనపై పెదవి విప్పడానికి ఇజ్రాయిల్ నేతలు సిద్ధపడలేదు.

**ట్రంప్ పోస్టులో ఏముంది?**
అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఇరాన్ రెండు రోజులుగా పశ్చిమాసియాలో ఉన్న వైరం పూర్తిగా, సమగ్రంగా పరిష్కరించేందుకు చర్చలు జరుపు తున్నాం. ఇవి మంచి, ఫలప్రదమైన వాతావరణంలో జరుగుతున్నాయని తెలియచేయడం చాలా సంతోషంగా ఉంది. సమగ్రంగా, సవివరంగా, నిర్మాణాత్మక ంగా జరుగుతున్న ఈ చర్చలు ఈ వారం అంతా కొనసాగుతాయి. ఈ చర్చల సానుకూలతను, విజయాన్ని పరిగణనలోకి తీసుకొని, ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై జరిగే అన్ని సైనిక దాడులను ఐదు రోజులపాటు వాయిదా వేయాలని యుద్ధ విభాగానికి ఆదేశించాను.'

## మాది గుడ్ గవర్నెన్స్ కాదు...స్మార్ట్ గవర్నెన్స్

మొదటి తరువాయి

ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే ఢిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

## 2011 సెన్సస్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు!

- -చట్ట సవరణకు కేంద్రం కసరత్తు
- -వచ్చే వారం రాజ్యసభలో సవరణ బిల్లు
- -2029 కన్నా ముందే అమలు చేసేందుకు యోచన



**న్యూఢిల్లీ,**
బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ఆధారంగా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రతిపాదిత స్వరూపం ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుంచి 816కు పెరుగుతాయి. ఇందులో 273 సీట్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తారు. కొత్త సెన్సస్, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తర్వాతే రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంటుందని ఈ చట్టం నిర్దేశిస్తున్నది.యితే ప్రభుత్వం మాత్రం ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించి పార్లమెంట్ దిగువ సభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు సజావుగా ఆమోదం పొందేందుకు ప్రతిపక్షాలను కూడా ప్రభుత్వం ప్రాథమికంగా సంప్రదించినట్లు తెలుస్తున్నది. క్యాబినెట్ ఆమోదం తర్వాత ముందుగా వచ్చే వారం రాజ్యసభలో సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు అధికారులు భావిస్తున్నారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల**
2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లుతో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల లభిస్తుంది. నియోజకవర్గాల పునర్విభజన కాకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు. నియోజకవర్గాల పునర్విభజనకు ముందుగానే ఈ చట్టాన్ని అమలు చేయాలంటే మరో రాజ్యాంగ సవరణ తప్పనిసరి. చట్టం ఏర్పడిన తర్వాత వచ్చే మొదటి జనాభా లెక్కల సేకరణ అనంతరం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళలకు రిజర్వేషన్‌ను అమలుచేయాలని చట్టం నిర్దేశిస్తున్నది. నియోజకవర్గాల పునర్విభజనకు అతీతంగా ఇది అమలు చేయాలంటే ఈ చట్టంలోని సెక్షన్ 5ని ప్రభుత్వం సవరించాల్సి ఉంటుంది.

ఇది పార్లమెంట్ ఉభయ సభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది ఆమోదంతోనే చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని రాజ్యాంగంలోని 368(2) అధికరణ నిర్దేశిస్తున్నది. లోక్‌సభలో 240 మంది ఎంపీలు, రాజ్యసభలో 103 మంది ఎంపీల బలం ఉన్న బీజేపీకి విపక్షాల మద్దతు లేకుండా ఈ సవరణను ఆమోదించడం సాధ్యపడదు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం విధానాలు, రోడ్డుమ్యాప్‌ను చర్చించేందుకు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గతవారం కోరారు.

## ఇరాన్‌పై ప్రేముంటే అక్కడికే వెళ్లిపోండి'

### షియా ముస్లింలకు పాక్ ఆర్మీ చీఫ్ హెచ్చరిక..!



**న్యూఢిల్లీ,**
పశ్చిమాసియాలో ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా దాడులను ప్రపంచంలోని షియా ముస్లిం లు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్‌లోనూ షియా మత పెద్దలు ఇరాన్‌పై యుద్ధాన్ని ఖండిస్తున్నారు. దాంతో, చిర్రెత్తుకొచ్చిన ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వారిని ద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్‌ను చాలా ప్రేమిస్తున్నారా? అయితే.. షియా ముస్లింలంతా ఇరాన్ వెళ్లిపోవచ్చు' అని షియా వర్గాన్ని ఆయన హెచ్చరించారు. మునీర్ వ్యాఖ్యలపై మత పెద్దలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ షియా ముస్లింలపై, మత పెద్దలపై మండిపడ్డారు. ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా దాడులను నిరసిస్తున్న షియాలను టార్గెట్ చేసిన ఆయన.. 'ఇరాన్‌పై అంతగా ప్రేమ ఉంటే.. ఇక్కడెందుకు ఉన్నారు. ఆ దేశమే వెళ్లిపోండి' అని అన్నారు. మునీర్ వ్యాఖ్యలను షియా ముస్లిం మతపెద్దలు తీవ్రంగా తప్పుబట్టారు.'అమెరికా, ఇజ్రాయేల్ తొత్తుగా మారిన అసిమ్ మునీర్ పాకిస్థాన్ ప్రయోజనాలను వ్యతిరేకంగా పని చేస్తున్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరుస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నారు' అని షియా ఉలేమా కౌన్సిల్ పాకిస్థాన్ సెంట్రల్ ఉపాధ్యక్షుడు అల్లామ సయ్యద్ సిబటెన్ హైదర్ సబ్జవారీ విమర్శించారు. పాకిస్థాన్‌ను విడిచి వెళ్లాల్సింది తాము కాదని.. అమెరికా, ఇజ్రాయేల్‌కు వంత పాడుతున్న మునీర్ వెళ్లాలని ఆయన ధ్వజమెత్తారు. 'మీ గురువులైన అమెరికా, ఇజ్రాయేల్‌పై అమితంగా ప్రేమ ఉంటే మీరే పాకిస్థాన్‌ను వదలి వెళ్లండి' అని అల్లామ సయ్యద్ సిబటెన్ హైదర్ సబ్జవారీ కౌంటర్ అటాక్ చేశారు.ఇరాన్‌పై యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న షియా ముస్లింలు పాకిస్థాన్‌లో నిరసనలు తెలుపుతున్నారు. సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీని చంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన షియాలు మార్చి తొలివారం కరాచీలో ర్యాలీ నిర్వహించారు. అయితే.. భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో 35 మంది ప్రాణాలు కోల్పోయారు.

# నిధులు ఫుల్, అభివృద్ధి నిల్

- మున్సిపాలిటీపై స్థానికుల విమర్శలు





**హుస్నాబాద్ , మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పురపాలక సంఘ పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధి పేరుతో భారీగా నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ వాస్తవంగా పనులు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలు, సిమెంట్ రోడ్ల నిర్మాణంలో విస్తృతంగా అవినీతి జరుగుతోందని, మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ శాఖ అండదండలతో ఈ అవకతవకలు కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. సెట్‌బ్యాక్ లేకుండా అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అధిక నిధులు తెచ్చి పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో అవినీతి అధికారులపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారి డివైడర్లలో చెట్ల పెరుగుదలకు అనుకూలంగా లేని మట్టిని పోస్తున్నారని, వెంటనే సరైన మట్టి వేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత నియమించిన పారిశుద్ధ్య సిబ్బందిని తిరిగి వారి విధుల్లో వినియోగించాలని సూచించారు. పైరవీలతో కొంతమంది సిబ్బంది కార్యాలయంలోనే కొనసాగుతున్నారని, వారిని వెంటనే పారిశుద్ధ్య పనుల్లో నియమించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నియమించిన 113 మంది సిబ్బందిలో సుమారు 30 మంది కార్యాలయాల్లోనే పనిచేస్తుండటాన్ని తప్పుబట్టారు. పారిశుద్ధ్య సిబ్బంది కొరత కారణంగా చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీలు శుభ్రం కాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలని, పట్టణంలో పెరుగుతున్న దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు అత్యవసరంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సుందరీకరణ, సిగ్నల్ లైట్ల కోసం కేటాయించిన నిధులను వినియోగించకుండా వదిలేశారని, కొత్త పాలకవర్గం వెంటనే బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 94 రోజుల కార్యక్రమం పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ, ఇప్పటికైనా ఆ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. వార్డు వారీగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తేనే మున్సిపాలిటీ లక్ష్యాలు సాధ్యమవుతాయని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్‌చార్జ్, హుస్నాబాద్ మున్సిపల్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# విశ్వకర్మల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్



**హుస్నాబాద్ , మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ నాయకులు విశ్వకర్మ వృత్తిదారులను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, 2009లో ప్రవేశపెట్టిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించి, విశ్వకర్మ డెవలప్మెంట్ కార్పొరేషన్ పేరుతో రూ.1000 కోట్ల నిధులతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మ వృత్తిదారులకు ఆధునిక యంత్రాలు అందించి ఆర్థికంగా బలపరచాలని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సూచించారు. అదేవిధంగా 2004లో ప్రవేశపెట్టిన ఫోర్త్ కేటగిరి విద్యుత్ సౌకర్యాన్ని 25 హెచ్‌పీ వరకు ఎన్‌పీడీసీఎల్ ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సామెల్ అసోసియేషన్ అధ్యక్షుడు మాటూరి విద్యాసాగర్, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఒగ్గోజు వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పోలోజు శ్రీకాంతాచారి, కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పోలోజు అంజలీదేవి, ఉపాధ్యక్షురాలు పోలోజు లక్ష్మి, మండల అధ్యక్షుడు సుదర్శన చారి, హుస్నాబాద్ పట్టణ మనమయ సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ప్రజా ఉద్యమం ఆగదు బీజేపీ నేతల హెచ్చరిక






**హుస్నాబాద్ ,మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** చిగురుమామిడి మండలంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు పిలుపు మేరకు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ బూత్ అధ్యక్షుడు దొంత కరుణాకర్ మాట్లాడుతూ, అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరు. ప్రజాస్వామ్యంలో మా పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా నిరసనలను అణచివేయడానికి ప్రయత్నించడం సరికాదని ఆయన విమర్శించారు. అక్కన్నపేట మండలంలో కూడా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన వారిలో మండల అధ్యక్షుడు రామాంచ మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కర్ణకంటి నరేష్, మాజీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరచారి, మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కుల కోసం చేపట్టిన కార్యక్రమాలను అణచివేయడానికి ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని ఆరోపించారు. అయినప్పటికీ తమ పోరాటం ఆగదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# గొర్రె కాపరుల సమస్యలు పరిష్కరించాలని గొంగడి ధర్నా



**పెద్దపల్లి, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గొర్రె కాపరుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినూత్న నిరసన గొంగడి ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి గొర్రెల కాపరులు తమ సంప్రదాయ దుస్తమైన గొంగడి ధరించి కలెక్టరేట్ వద్దకు చేరుకొని ఆందోళనలో పాల్గొన్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ మార్కెట్ స్థలాల పరిరక్షణ, గొర్రెల పెంపకానికి సంబంధించిన సబ్సిడీలు, పశు వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు అధ్యక్షతన జరిగిన ధర్నాకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, గొర్రె కాపరులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్కెట్ యార్డుల అభివృద్ధి, పశు వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తారం, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఎలిగేడు, ధర్మారం మండలాలకు సంబంధించిన గొర్రెలు--మేకల మార్కెట్ యార్డ్ స్థలాల కేటాయింపులపై ప్రభుత్వ ఉత్తర్వులను అందించాలని, కుందనపల్లి గ్రామంలోని జిల్లా మార్కెట్ యార్డ్ స్థలంలో ఉన్న ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మిగిలి ఉన్న రూ.4.50 లక్షల నిధులతో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, ర్యాంపుల నిర్మాణం చేపట్టాలని, ఎన్‌ఎల్‌ఎం పథకం సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లాలో పశు వైద్య సేవలను విస్తరించేందుకు కొత్త సబ్ సెంటర్లను ఏర్పాటు చేసి, పశు వైద్యులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుడు నర్ర సతీష్ తన బృందంతో కలెక్టర్‌ను వేడుకుంటూ గానామృతంతో మా మార్కెట్లను మాకు ఇస్తూ మా ఉపాధిని కాపాడండి అని రోధిస్తూ ఆలవించారు. నాయకులు హెచ్చరిస్తూ, సమస్యలు నెల రోజుల్లో పరిష్కరించని పక్షంలో గొర్రెలతో కలెక్టరేట్ ఎదుటే ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాత రాజు యాదవ్, మేకల నర్సయ్య యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, వేల్పుల రామ్మూర్తి యాదవ్, తమ్మినవేణి కొమరయ్య, అట్ల లక్ష్మయ్య, నూనేటి సంపత్ యాదవ్, ఆవుల లత, బత్తిని లక్ష్మణ్ యాదవ్, సింగారపు రవికుమార్ యాదవ్, పర్స సమయ్య యాదవ్, అట్ల సాగర్, మల్లెత్తుల కనకయ్య, గోపు చంద్రయ్య, నాగరాజు, మంద స్వామి, పోట్రాజ్, నక్క కొమురయ్య, గొల్ల కురుమలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన






**ఎలిగేడు, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం సాయంత్రం నుండి రాత్రి వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో, స్థానిక సర్పంచ్ ఏలేటి వెంకట్రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ శిబిరం ఉపయోగపడిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి వెంకట్రెడ్డి, ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేశ్ బీరకాయల, మార్కెటింగ్ మేనేజర్ కోట కురుణాకర్, దాసరి శ్రీకాంత్, అజయ్, రఘు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ యూనిట్ భాగస్వామ్యంతో షాహిద్ దివాస్ పాదయాత్ర





**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మేరా యువభారత్, కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ సహకారంతో, ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ భాగస్వామ్యంతో షాహిద్ దివాస్ సందర్భంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. జిల్లా యువజన అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలు నేటి యువతకు ఆదర్శం కావాలి అని అన్నారు. కార్యక్రమంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి వి. సాగరిక, ద్వితీయ బహుమతి కే. హాసిని, తృతీయ బహుమతి ఎల్. వైష్ణవి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బి. రవీందర్ (మై భారత్ ప్రోగ్రాం అధికారి), ఎస్ఆర్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. రాజయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎలిజిబెత్ రాణి, డాక్టర్ కే. అర్జున్, టి. వెంకటేశ్వర్లు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సోమ నరసయ్య, సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం కళాశాల ప్రాంగణం నుండి పాదయాత్ర నిర్వహించగా, 100 మంది యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# యుద్ధాలు, బాంబుల దాడుల నియంత్రణకు అంతర్జాతీయ చర్చలు అవసరం

**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రపంచవ్యాప్తంగా ఒక దేశం మరో దేశంపై యుద్ధాలు, బాంబుల దాడులు జరపకుండా నియంత్రించేందుకు అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరగాలని, ఐక్యరాజ్యసమితి తక్షణమే చొరవ తీసుకోవాలని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సూచించారు. కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న బాంబుల దాడులు తీవ్రతరం అవుతున్నాయని, దాని ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో చమురు, గ్యాస్ కొరత ఏర్పడుతోందని తెలిపారు. వంటగ్యాస్ బ్లాక్ మార్కెట్‌కు తరలించబడుతూ ధరలు పెరిగి సామాన్య ప్రజలపై భారం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడితో



సంప్రదింపులు జరిపి బాంబుల దాడుల నియంత్రణకు చొరవ తీసుకోవాలని ఆయన హితవు పలికారు. నిరుద్యోగం, నల్లధనం, ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం, కార్పొరేట్ సంస్థల లాభాలు పెరగడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, బీజేపీ పాలనలో పేదల జీవన స్థితి మారలేదని విమర్శించారు. సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు మరింత చేరువ కావడం కోసం ఏప్రిల్ నెలలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ సభ్యత్వాన్ని పెంచుకోవడం, ప్రజా సంఘాలను గ్రామాలు, మండలాల్లో విస్తరించి మహాసభలు నిర్వహించడం ద్వారా సిపిఐని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పొనగంటి కేదారి, అందె స్వామి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబు, టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో ఘనంగా షహీద్ దివస్




**పెద్దపల్లి, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటీఐ పెద్దపల్లిలో మై భారత్ ఆధ్వర్యంలో షహీద్ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరై, యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు దేశభక్తి అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శ్రమదానం నిర్వహించి, మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తరువాత మేరా యువ భారత్ -- పెద్దపల్లి పేరుతో విద్యార్థులు జాతీయ జెండాలతో భారీ చైతన్య ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, యువజన సంఘాల నాయకులు శ్రీనివాస్, రాకేష్, మహేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



**గన్నేరువరం, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామంలో తెలంగాణ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భామండ్ల రవీందర్ మాట్లాడుతూ, దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన వీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, విద్యార్థి యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన పేర్కొంటూ, ఆనాడు దేశద్రోహులు బ్రిటిష్‌లతో చేతులు కలిపి ఎంతోమంది విప్లవ వీరులను చంపినా స్వాతంత్ర్య పోరాటం ఆగలేదు. నేడు కూడా సమానత్వం కోసం పోరాడుతున్న వారిని అణచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నా, విముక్తి పోరాటాలు ఆగవు. భగత్ సింగ్ లాంటి వీరులు పుడుతూనే ఉంటారు అని అన్నారు. అమరులైన వీరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సమానత్వం కోసం పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం నాయకులు, రైతులు భామండ్ల కనకయ్య, రాజయ్య, పోశయ్య, నర్సయ్య, బోయిని రమేష్, ఆజాద్, పెంట నర్సయ్య, శ్రీనివాస్, కనక లక్ష్మి, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మార్చి 23 నుండి 25 వరకు మూడు రోజుల గ్రంథాలయ వ్యవస్థీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు గ్రంథాలయ సౌకర్యాలు మరింత మెరుగుపడి, వనరులు సులభంగా అందుబాటులోకి రావడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త పత్రికలు, జర్నల్స్‌ను చేర్చడం, సేవలను విస్తరించడం వంటి చర్యలు చేపడుతున్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కోఆర్డినేటర్ పి. స్వరూప మాట్లాడుతూ, అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం మా లక్ష్యం. ఈ కార్యక్రమం ఆ దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులు, అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన గ్రంథాలయ సౌకర్యాలను వినియోగించుకోవాలని ప్రోత్సహిస్తోంది.

# ఇది పేద ప్రజల అనుకూల బడ్జెట్

-- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్‌పై కొంతమంది విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఈ బడ్జెట్ విద్యార్థులు, యువత, పేదలు, సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిచ్చేలా రూపొందించబడిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రాజెక్టుల పేరుతో వందల కోట్లు ఖర్చు చేసినా ఫలితం రాలేదని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం విద్య, ఉపాధి, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు, మూసివేసిన పాఠశాలల పునరుద్ధరణ, అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన విస్తరణ, పేదల ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని వివరించారు. విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, అవినీతి అరికట్టే చర్యలు, మౌలిక సదుపాయాల కల్పనతో ఈ బడ్జెట్ ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించారని కొనియాడారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**నాగర్‌కర్నూల్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో సోమవారం బీజేపీ నాయకులముందస్తు అరెస్టులు చోటుచేసుకున్నాయి. బీజేపీ నాయకులు మాట్లాడుతూ, "బ్రిటిష్ పరిపాలన కంటే ఘోరంగా ఉంది. ఇంత నిర్బంధకాండ ఎప్పుడూ జరగలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ప్రభుత్వం దౌర్జన్యానికి దిగబడుతోంది. ఇలాంటి పాలన ఎక్కువ కాలం నిలవదు. ప్రభుత్వ దౌర్జన్యం నశించాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్‌కుమార్, పోల్‌దాస్ రాము, బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దొడ్ల రాజేశ్వర్‌రెడ్డి, ఎల్ మే రాము, మేష లక్ష్మయ్య, వార్ డిశీను, బాబు, భీమేష్, విష్ణు, సత్యనారాయణ, శ్రీశైలం, యాదగిరిరావు ఉన్నారు.

# నీటిని పొదుపుగా వాడుకోవాలి

-సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్.

**దేవరకొండ మార్చి 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**



వేసవికాలంలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి అని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈసమావేశంలో ఉప సర్పంచ్ లాలు,పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, వార్డు సభ్యులు కొర్ర లక్ష్మీ ప్రశాంత్, కొర్ర సునీత బద్దు,పులిజలా సంతోష వెంకట్,కొర్ర కిషన్, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ బుజ్జి, కలమ్మ, ఏఎన్ ఎం విజయ, ఆశ కార్యకర్త ధనమ్మ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గుట్టలో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని డిమాండ్



**పెద్దపల్లి, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జిల్లాలో అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని, గుట్టలు కరిగిపోతున్నాయని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ కలెక్టర్, మైనింగ్ ఏడీకి ఫిర్యాదు చేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎల్లమ్మ గుట్ట, ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలోని దన గుట్టలో రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లతో మొరాన్ని కొల్లగొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అక్రమంగా తవ్విన మట్టిని వెంచర్లలో వినియోగిస్తూ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నారని, ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ ఆదాయం కూడా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తి, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అధికారులదేనని, గుట్టలను రక్షించకపోతే ప్రజా ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అల్పాహార వితరణ

**కరీంనగర్ రూరల్, మార్చి 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320+ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా పాశం సాత్విక పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు ఉచిత అల్పాహార వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ పాశం నరసింహారెడ్డి, పాశం సత్యవతి, లయన్ ననువాల గిరిధర్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ బండారి గంగాధర్, డైరెక్టర్లు లయన్ అలిశెట్టి శ్రీనివాస్, లయన్ ఉదారం వెంకటస్వామి, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన, లయన్ జిల్లా కృష్ణ, ఎన్‌సి కె మానేరులయన్ బద్దం మల్లారెడ్డి, జెసి తదితరులు పాల్గొన్నారు. మీల్స్ ఆన్ వీల్స్ చీఫ్ కోఆర్డినేటర్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ, ఆవశ్యకులైన వారికి ఆహారం అందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం. ఆకలితో ఉన్నవారికి సహాయం చేయడం ద్వారా మానవతా విలువలను నిలబెట్టుకోవాలి అని పేర్కొన్నారు.

## కార్యదర్శి ప్రజా ప్రతినిధిని అవమానించడంతో ఉద్రిక్తత నెలకొంది



**కరీంనగర్ , మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**


వీణవంక మండలం వాలభపూర్ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన ఒక రైతు సమస్యను పరిష్కరించేందుకు వెళ్లిన ప్రజా ప్రతినిధి, సర్పంచ్ భర్తతో గ్రామ కార్యదర్శి అవమానకరంగా మాట్లాడిన ఘటన చర్చనీయాంశమైంది. గ్రామ ప్రజల తరఫున సమస్యను తెలియజేయడానికి వెళ్లిన ప్రతినిధిని కార్యదర్శి గౌరవించకుండా అసభ్యంగా మాట్లాడినట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులే ఇలా ప్రవర్తించడం సరైనది కాదని స్థానికులు మండిపడుతున్నారు.ప్రజల సమస్యలు చెప్పడానికి వచ్చిన ప్రతినిధులతో ఇలానే మాట్లాడితే, సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కార్యదర్శి ఒక రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తున్నాడని, అధికార దుర్వినియోగం చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన వ్యవస్థలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు స్పందిస్తారా? చర్యలు ఉంటాయా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## ఫోర్ లైన్ రోడ్డు పనులను పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ , మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి వద్ద జరుగుతున్న ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సర్వీస్ రోడ్డు నిర్మాణంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వీస్ రోడ్డు నిర్మాణ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి వినూత్న శిక్ష



**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి కోర్టు వినూత్న శిక్ష ఖరారు చేసింది. జరిమానా విధించినప్పటికీ చెల్లించలేకపోవడంతో, ఒకరికి 3 రోజుల పాటు, మరొకరికి 6 రోజుల పాటు పోలీసుల పర్యవేక్షణలో సామాజిక సేవ చేయాలని ఆదేశించింది.రాజస్థాన్‌కు చెందిన తేజ్ సింగ్ (35), కరీంనగర్‌లో నివాసముంటూ హోటల్‌లో పనిచేస్తున్నాడు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఘటనలో గౌరవనీయ II స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ డాక్టర్ ఈదుల లక్ష్మి విచారణ జరిపి రూ.2,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించలేకపోవడంతో మార్చి 23 నుండి 27 వరకు 3 రోజుల సామాజిక సేవ చేయాలని ఆదేశించారు. తిమ్మాపూర్‌కు చెందిన బోనాల సాయికృష్ణ కూడా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా, రూ.5,000 జరిమానాతో పాటు 6 రోజుల పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సామాజిక సేవ చేయాలని కోర్టు ఆదేశించింది.ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసం రూపొందించబడ్డాయి. వాటిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. జరిమానాలు లేదా కోర్టు ద్వారా ఇటువంటి కఠిన శిక్షలు తప్పవు అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాలలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తిరుమల నగర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షల సరళిని పరిశీలించి, విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, తరగతి గదుల్లో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగాలని కలెక్టర్ ఆదేశించారు.హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (కుమర్వాడి), సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేస్తూ, పరీక్షలు పక్కాగా నిర్వహించాలని, ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు.

# చలో అసెంబ్లీకి వెళ్లకుండా బీజేపీ నేతల అరెస్టులు














**కరీంనగర్/మానకొండూర్/హుస్నాబాద్ , మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని విమర్శిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపు మేరకు నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా జిల్లావ్యాప్తంగా బీజేపీ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.మానకొండూర్ మండలంలో బీజేపీ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్రెడ్డి, మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ,అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు. ప్రజాస్వామ్యాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, ఓబీసీ మోర్చా నాయకులు, బీజేవైఎం ప్రతినిధులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలంలో కూడా బీజేపీ నేతలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, మాజీ అధ్యక్షుడు అచ్చ రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ముంజ చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ బుద్ధార్తి మహేందర్, కోశాధికారి పన్యాల శ్రీధర్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు దొంత కర్ణకర్, యువమోర్చా ఉపాధ్యక్షుడు పెసరి హరీష్ ఉన్నారు. నేతలు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మా పోరాటం కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఆయన మాట్లాడుతూ, రెండున్నరేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు, ముఖ్యంగా ఆరు గ్యారంటీలు నెరవేరలేదు. విద్య, వైద్య రంగాలకు నామమాత్రంగానే నిధులు కేటాయించారు. అవినీతి, కమిషన్ల పాలన కొనసాగుతోంది అని మండిపడ్డారు. అదేవిధంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాసును కూడా పట్టణ పోలీసులు అరెస్టు చేశారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గజ్వేల్, వర్గల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, సహజ ప్రసవాల సంఖ్యను పెంచుతూ మెరుగైన సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుపేద గర్భిణీలకు మంచి వైద్యం అందించేందుకు అన్ని సదుపాయాలను కల్పించింది. డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది ప్రతి ఒక్కరు ఓపికతో సేవలు అందించాలి. పుట్టిన బిడ్డలకు టీకాలు సక్రమంగా ఇవ్వాలి. సహజ ప్రసవాలు పెంచి, తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆపరేషన్ చేయాలి అని సూచించారు. ఆసుపత్రిలో కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేస్తూ, పై అధికారుల అనుమతి లేకుండా సెలవులు తీసుకోవద్దని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వర్గల్ మండలంలోని మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కిచెన్ గార్డెన్‌లో బెండకాయ, ఆకుకూరలు, టమాటా మొక్కలను పరిశీలించి, వేసవికాలం దృష్ట్యా నీరు బాగా పెట్టాలని సూచించారు. ఆహార పదార్థాలు అన్నం, వంకాయ, పాలకూర పప్పు, రసం, గుడ్డు, పెరుగు వంటివి పరిశీలించి, కామన్ డైట్ మెనూ ప్రకారం రుచికరంగా వండాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి ప్రార్థన చేసి భోజనం చేసిన కలెక్టర్, అన్నం పరబ్రహ్మ స్వరూపం. పారవేయకుండా శుభ్రంగా తినాలి. మంచి అలవాట్లు, క్రమశిక్షణ అలవర్చుకోవాలి అని సూచించారు.స్టోర్ రూమ్‌లోని సరుకులను తనిఖీ చేసి, నాణ్యమైన బియ్యం, పప్పులు, ఇతర సామాగ్రి మాత్రమే వాడాలని, చెడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.

# భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సిఐటియు బైక్ ర్యాలీ

**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా సిఐటియు కన్నా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ బైపాస్ రోడ్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి బస్టాండ్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ, భగత్ సింగ్ నిజమైన సోషలిస్ట్ విప్లవకారుడు. ఆయన ఆలోచనలు శాస్త్రీయ సోషలిజం వైపు పురోగతి చెందాయి. టెర్రరిజం నుండి మార్క్సిజం వరకు అనే రచనలో ఆయన విప్లవ దృక్పథం స్పష్టమవుతుంది అని పేర్కొన్నారు. 1929లో పంజాబ్ విద్యార్థి మహాసభకు పంపిన సందేశంలో భగత్ సింగ్, గ్రామాల్లో, ఫ్యాక్టరీల్లో ఉన్న కార్మికులు, కర్షకులే నిజమైన విప్లవ సైనికులు" అని స్పష్టం చేశారని ఆయన గుర్తుచేశారు. నేను టెర్రరిస్టును కాదు, విప్లవకారుడను. మార్క్స్, లెనిన్ రచనలను




చదవండి. ప్రజల వద్దకు వెళ్లి రాజకీయ చైతన్యం కలిగించండి. వర్గ చైతన్యాన్ని పెంపొందించండి" అని భగత్ సింగ్ ఇచ్చిన పిలుపును వివరించారు. విప్లవం అంటే శ్రామిక వర్గ ఆధిపత్యాన్ని గుర్తించే, పెట్టుబడిదారీ బానిసత్వం, సామ్రాజ్యవాద యుద్ధాల పీడన నుండి మానవజాతి విముక్తి అయ్యే సామాజిక వ్యవస్థను నెలకొల్పడమే అని ఆయన ఉద్దేశం అని ముకుంద రెడ్డి తెలిపారు. అమెరికన్ సామ్రాజ్యవాదం నేడు అనేక యుద్ధాలు చేస్తోందని, దీనికి వ్యతిరేకంగా పోరాడటం కార్మిక వర్గం కర్తవ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, కోశాధికారి జి రాజేశం, సహాయ కార్యదర్శి పున్నం రవి, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు వెంకట్, హరీష్, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామ్మోహన్, వామన్ రావు, రమణ, ఎస్టబ్ల్యూఎఫ్ జిల్లా నాయకులు పి మల్లయ్య, ఐఎంఎల్ యూనియన్ నాయకులు తోట రవి, ప్రభాకర్, తిరుపతిరెడ్డి, గంజి హమాలి యూనియన్ నాయకులు ఆవుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు



**అమ్రాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలంలో బీజేపీ నాయకులను పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేశారు. అవినీతి, అరాచక కమిషన్ల పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరగాల్సి ఉండగా, ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ, అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయి? ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు. ఎన్ని అరెస్టులు చేసినా ఉద్యమాన్ని అణచలేరు అని హెచ్చరించారు. అరెస్టు చేయబడిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు గోలి రాజు, నోముల చంద్రయ్య గౌడ్, భోగరాజు శంకర్, నోముల చిన్న శంకర్ గౌడ్, ముద్దునూరు లక్ష్మణ్ ఉన్నారు.

## లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలని


# ఐఎఫ్‌టీయూ డిమాండ్

**రామగుండం, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఏప్రిల్ 1 నుండి అమల్లోకి తేవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన లేబర్ కోడ్స్‌ను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధ్యక్షులు బి. ప్రదీప్, ఎస్. వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సెంట్రల్ లేబర్ రీజినల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం జరిగిన సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి టీ. శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ, ఇతర నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాల్లోని కీలకమైన 29 చట్టాలను క్రోడీకరించి రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం. ఇవి కార్మికుల హక్కులను హరించేలా ఉన్నాయి అని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, సమ్మె హక్కు, యూనియన్ల ఏర్పాటు, 8 గంటల పని దినం వంటి ప్రాథమిక హక్కులు కోల్పోతారు. ఇవి విదేశీ కార్పొరేట్ సంస్థల లాభాల కోసం




రూపొందించబడ్డాయి. కార్మికుల శ్రమశక్తిని చౌకగా దోచుకోవడానికి, దేశ సంపదను లూటీ చేయడానికి చట్టబద్ధ అవకాశాలు కల్పిస్తాయి. రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తున్నాయి. అమల్లోకి వస్తే 93% అసంఘటిత కార్మికులు తీవ్ర నష్టపోతారు. శాశ్వత ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు. సామాజిక భద్రత పథకాలు రద్దవుతాయి. యాజమాన్యాలకు హై అండ్ ఫైర్ పాలసీ అమలు చేయడానికి పూర్తి అధికారాలు లభిస్తాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం సమర్పించిన ప్రతినిధి బృందంలో ఐ. కృష్ణ, ఎం. శ్రీనివాస్, టీ. శ్రీనివాస్, బి. ప్రదీప్, ఎస్. వెంకటేశ్వరరావు, వెంకన్న, ఈ. నరేష్, బి. అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ. రాజేశం, ఎం. కొమరయ్య, డి. రాజేశం, పేరుక వెంకటస్వామి తదితరులు ఉన్నారు. సెంట్రల్ లేబర్ రీజినల్ కార్యాలయం వద్ద జరిగిన మహాధర్నాకు పి.ఓ.డబ్ల్యూ, పి.డి.ఎస్.యు ప్రజా సంఘాలు సంఘీభావం ప్రకటించాయి.

## దశాబ్ద కాలపు దాహార్తి నివారణ



**అమ్రాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ మండలంలోని చింతలోనిపల్లి గ్రామ ప్రజల సుదీర్ఘకాలపు మంచినీటి సమస్యకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిష్కారం చూపారు. గత 10 సంవత్సరాలుగా గ్రామంలో కేవలం ఒకే బోరు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు చింతల రాజగోపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, కొత్త బోరు వేయాలని అధికారులను ఆదేశించారు. ఆదేశాల మేరకు గ్రామంలో కొత్త బోరుబావి తవ్వగా నీరు పడింది. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా కొనసాగుతున్న సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు గ్రామస్థులు, చింతల రాజగోపాల్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వీరులకు ఘన నివాళులు





కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లో వివిధ సంఘాలు ఘన నివాళులు అర్పించాయి. అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, కమిటీ సభ్యులు సత్యారావు, బొంకురి సురేందర్, కురువెల్లి శంకర్, బద్రి నేత, నాయకులు రాజు, అరుణ్ తదితరులు వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల పోరాటాలను స్మరించుకున్నారు.
తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కరీంనగర్ భగత్ నగర్‌లోని షాహిద్ భగత్ సింగ్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లు 23 ఏళ్ల వయసులోనే దేశ విముక్తి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఎవరికీ తలవంచని వారి ధైర్యం, దేశభక్తి నేటి తరాలకు స్ఫూర్తినిస్తుంది. వారి బలిదానం భారత చరిత్రలో మరుపురానిది అని అన్నారు.

## కార్పొరేటర్ శ్రీనివాసును పరామర్శించిన మేయర్



**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇటీవల బైక్‌పై వెళుతున్న సమయంలో 57వ డివిజన్ కార్పొరేటర్ కొల్లిపాక రమ్యశ్రీ శ్రీనివాస్ ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కోలగాని శ్రీనివాస్ ఈరోజు ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్, జితేందర్ తదితరులు కూడా వెంట వెళ్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నర్సాపూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం

**ఎలిగేడు, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో సోమవారం రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పల్లెర్ల వెంకటేశ్ గౌడ్ ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లలిత, గ్రామస్థులు పాల్గొన్నారు.


సిసి రోడ్డు ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటేష్ గౌడ్.

## భగత్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్



**అచ్చంపేట, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం సైదులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వర్ధం సైదులు మాట్లాడుతూ, భగత్ సింగ్ చిన్న వయసులోనే ఉరి కంభాన్ని ముద్దాడిన విప్లవ యోధుడు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వీరుడికి భారతరత్న అవార్డు ఇవ్వాలి. పార్లమెంటులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల మహాసభను నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఆకాశ మండల అధ్యక్షునిగా మల్లయ్య, కార్యదర్శిగా అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా పార్వతమ్మ, చిన్నయ్య, సభ్యులుగా కొమ్ము నిరంజన్, మల్లమ్మ, ఆంజనేయులు తదితరులను ఎన్నుకున్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షాహిద్ దివాస్ సందర్భంగా శ్రమదానం

- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలను స్మరించిన యువకులు






**కల్వకుర్తి, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్ ఆధ్వర్యంలో షాహిద్ దివాస్ సందర్భంగా శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు సేకరించి శుభ్రతా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు మాట్లాడుతూ, “భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరి తీసిన రోజును కేంద్ర ప్రభుత్వం షాహిద్ దివాస్‌గా ప్రకటించి వారి త్యాగాలను గుర్తుచేసుకోవాలి. అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారి పై పోరాడి దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులు వీరే” అని అన్నారు.అలాగే బీజేపీ కౌన్సిలర్ బోడ నర్సింహ, బీసీ సబ్‌ప్లాన్ తాలూకా అధ్యక్షుడు మ్యాకల రాజేందర్ మాట్లాడుతూ, వనభోజనాలు, శ్రమదానాలు వంటి కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్, సభ్యులు లక్ష్మీనరసింహ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ,మార్చి 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామపంచాయతీ గధగుండు తండాలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) పాల్గొని, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.లబ్ధిదారులు మాట్లాడుతూ, “ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “ప్రతి గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుతూ, వారి కుటుంబాల్లో ఆనందాలు చూడటం ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వకారణం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి” అని అన్నారు.ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, ప్రజలతో అనునిత్యం అండగా ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సారెడ్డి అరుణ, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వీరన్నపేట గ్రామంలో దారుణం

-- అన్నపై తమ్ముడు దాడి



**జిల్లేడు చౌదర్‌గూడ, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని జిల్లేడు చౌదర్‌గూడ మండలం వీరన్నపేట గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. అన్న జోగు భీమయ్యపై తమ్ముడు జోగు సత్తయ్య రాళ్లు, ఇటుకలు, పేడ్డలతో దాడి చేయడంతో భీమయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాళు ,, చేతులు విరగడంతో షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసి, ఆరు నెలల పాటు విశ్రాంతి అవసరమని తెలిపారు.గతంలో కూడా భీమయ్యతోపాటు ఆయన భార్యపై సత్తయ్య దాడి చేసిన కేసులో న్యాయస్థానం జరిమానా విధించినప్పటికీ, అతని తీరు మారకపోవడం మరోసారి దాడికి దారితీసింది. గత వారం రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో భీమయ్య తీవ్రంగా గాయపడి, పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుడు మీడియాతో మాట్లాడుతూ, “నా ప్రాణాలకు ముప్పు ఉంది. నాపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని విన్నవించారు.

# నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ మేరిగే భారతమ్మ



**తలకొండపల్లి, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ మేరిగే భారతమ్మ, ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్‌రెడ్డి, వార్డ్ సభ్యులు కలిసి చెరుకు చుక్కయ్య ఇంటి ముందు ఉన్న బోరులో కొత్త మోటార్ ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు శేఖర్ గౌడ్, దుడ్డు మల్లమ్మ, తడిసిన చంద్రశేఖర్ రెడ్డి, కాలె మహేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, సిబ్బంది పాల్గొన్నారు.నీటి సమస్య పరిష్కారంతో 4వ, 5వ, 6వ వార్డుల ప్రజలు సర్పంచ్ భారతమ్మకు, వార్డ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం



**వెల్దండ, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 24, మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నారు.స్త్రీల వ్యాధులు, చిన్నపిల్లల వ్యాధులు, సాధారణ వ్యాధులు, ఎముకల సమస్యలు, కంటి, దంత వ్యాధులకు సంబంధించిన నిపుణులు పర్యవేక్షణలో పరీక్షలు జరగనున్నాయి.మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సహకరించి విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సింధు కోరారు.

# షాహీద్ దివాస్ సందర్భంగా జాతీయ జెండాల ప్రదర్శన






**కల్వకుర్తి, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం మరియు మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక జేపీ నగర్ గురుకుల పాఠశాలలో షాహీద్ దివాస్ ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిన రోజు సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ 250 పైగా జాతీయ జెండాలతో నివాళులు అర్పించారు.జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్ మాట్లాడుతూ, “అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించి దేశభక్తిని నూరిపోసిన మహనీయులు నేటి యువతకు ఆదర్శం” అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ పాఠశాలలో పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబయ్య, సేవా బృంద సభ్యులు సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం



**కొత్తూరు, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఐఓసీ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాఫిక్‌లో నిలిచిన వాహనాల మధ్య అతివేగంగా వచ్చిన లారీ, ముందు ఉన్న కారును ఢీకొట్టడంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు యువకులు ఇరుక్కుపోయినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డారు. హైవేపై మరమ్మతుల కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడటమే ఈ ఘటనకు కారణమని స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను సవ్యంగా మార్చారు.

# ఘనంగా పద్మశాలి వస్త్రాలు, జీవనశైలి ప్రదర్శన -- 2026



**హైదరాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉగాది పండుగను పురస్కరించుకుని ఎల్‌బీ నగర్ కేబీఆర్ కన్వెన్షన్‌లో పద్మశాలి వ్యాపార నెట్‌వర్క్ ఆధ్వర్యంలో పద్మశాలి వస్త్రాలు, జీవనశైలి ప్రదర్శన -- 2026 మరియు భారత్ వ్యాపార ప్రదర్శన -- 2026 రెండు రోజుల పాటు వైభవంగా జరిగింది.చేనేత వస్త్రాలు, పట్టు చీరలు, సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, హస్తకళ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, స్టార్టప్ సేవలు, డిజిటల్ మార్కెటింగ్ వంటి విభాగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఉగాది సంబరాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మానాలు, వ్యాపార నెట్‌వర్కింగ్ సమావేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ మహా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, చేనేత ఐక్య వేదిక మద్దతు ప్రకటించగా, వ్యాపారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.

# వంగూరు--పోల్కంపల్లి రహదారిపై వాహనదారుల ఇబ్బందులు



**వంగూరు, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వంగూరు మండలం పరిధిలోని వంగూరు నుంచి పోల్కంపల్లి వెళ్లే రహదారిలో ఉల్లంపల్లి వద్ద రెండు మూలమలుపుల దగ్గర దట్టంగా పెరిగిన చెట్లు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఎదురుగా వచ్చే వాహనం కనిపించక ముప్పు తిప్పలు పడుతున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చెట్లను తొలగించి రహదారిని సురక్షితంగా మార్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# మెగా వైద్య శిబిరం విజయవంతం



**వంగూరు, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కల్వకుర్తి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ బీమా నాయక్ పర్యవేక్షించారు.ప్రత్యేక వైద్య నిపుణులతో శిబిరాన్ని ప్రారంభించిన వంగూరు గ్రామ సర్పంచ్ పురుగుల యాదయ్య, ఎమ్మార్వో మురళీమోహన్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి వైద్య సేవలు పొందారు.

# పారిశుధ్య కార్మికునికి సన్మానం



**దేవరకొండ మార్చి 23.**
**(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా, డిండి మండలం,ఎర్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని కామదేను గౌరారం గ్రామ పారిశుధ్య కార్మికుడు కొండ్రపల్లి సైదులు నిత్యం గ్రామంలో ప్రజల అవసరాల కనుగుణంగా పారిశుధ్యం పనులు సక్రమంగా చేస్తూ, మంచి నీటి ట్యాంక్, సీసీ రోడ్లను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ పరిసరాలను పారిశుధ్య పనులు చేస్తూ ఉత్తమ పారిశుధ్య కార్మికుడిగా సేవలందిస్తున్నందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ వార్డు సభ్యులు, జర్నలిస్ట్ దర్శనం విష్ణు సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెపాక లాలయ్య,బంగారి సాయిలు,పట్ల చెన్నకేశవులు, శంకర్,నిరంజన్, జోగు ఆంజనేయులు, ముదిగొండ వెంకట్,పట్ల వెంకటరమణ,ఏడ్పుల శివ,వేణు, సిద్దు, కిరణ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ మార్చి 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన సందర్భంగా నేడు హైదరాబాద్ లోని అసెంబ్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు.ఎ. రేవంత్ రెడ్డి ని సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ .

# కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే గ్యారంటీలు అమలు చేయాలి

-- బీజేపీ జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణస్వామి






**ఎలిగేడు, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఎలిగేడు మండల బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణస్వామి మాట్లాడుతూ, "తెలంగాణ ప్రజల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలి. సబ్బండ వర్గాలను మోసం చేసిన రేవంత్ ప్రభుత్వానికి ప్రజలు భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్తారు" అని అన్నారు.అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, కార్యదర్శులు మల్లారపు అంజయ్య, అడ్డగుంట తిరుపతి, కీర్తి లింగమూర్తి, రాయపాక మనోహర్, కోడూరు శ్రీనివాస్, అమరగోని గంగయ్య, ఎలుక శంకర్ ఉన్నారు.

# 24 ఏళ్ల కలయిక ... అవధుల్లేని ఆనందం

-అ "పూర్వ "మధురస్మృతి
-పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
-చదువులమ్మ బడి - అమ్మ ఒడి
-సమ్మేళనంలో పాల్గొన్న 1993-2002 బ్యాచ్ విద్యార్థులు




**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. యాచారం మండల పరిధిలోని కురిమిద్ద పాఠశాలకు చెందిన 7వ తరగతి 1993- 2002 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు కురిమిద్ద ప్రభుత్వ పాఠశాలలో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయిని ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఎవరి ఏ కష్టం వచ్చిన తోటి విద్యార్థులకు అండగా నిలబడాలని నిర్ణయం తీసుకున్నారు. తాము కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి తీపీ గుర్తులను నెమరువేసుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత ఇలాంటి వేడుక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క రంగంలో సెటిల్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమ జ్ఞాపకాలను తలుచుకుంటూ, స్వీయ చిత్రాలు తీసుకొని సందడిగా, సంతోషంగా ఆడి పాడారు. ఆనాడు గురువులు తమకు బోధించిన బోధనలు సూచించిన మార్గాలు నేర్పిన క్రమశిక్షణనే తమను ప్రస్తుతం సమాజంలో ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడగలిగేలా ప్రేరేపించాయనీ ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను విధ్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు అంజయ్య, రాజశేఖర్, సరస్వతి, మంజుల, చంద్రకళ, పూర్వ విద్యార్థులు కల్లేపల్లి రవీందర్, జాన్, మూలి మహేందర్, కల్లెపల్లి మహేందర్, శ్రీనివాస్, రవి, శ్రీశైలం, సురేష్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ఎదిరించడమే భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ కు ఇచ్చే నివాళి

సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి కార్యదర్శి బొల్లె శైలేష్.

**దేవరకొండ మార్చి 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిండి మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు,విప్లవ యువకిశోరులు షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్దేవ్ ల 95వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించిన సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ లు భగత్ సింగ్,రాజు గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత కుల,మత రాజకీయాలను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటే ప్రజల్లో చైతన్యం




వచ్చి ప్రజల హక్కులను కాపాడబడతాయని అప్పుడే భగత్సింగ్,రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ లు కోరుకున్నటువంటి సమ సమాజం నిర్మాణం అవుతుందని అదే మనం ఆ వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోయి నల్ల దొరలు రావడమే లక్ష్యం కాకూడదని ఈ దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలన్నీ ప్రజలకే చెందాలని ఎవరు కూడా దోపిడీకి గురి కావద్దని అందరూ సమానత్వంతో బతకాలని కోరుకొని ఆరోజు భగత్ సింగ్ ఈ దేశం కు స్వాతంత్రం కోసం నూనుగు మీసాల వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప విప్లవకారుడు అని అన్నారు. అలాంటిది నేడు ఎటువంటి త్యాగాలు చేయకుండా బ్రిటిష్ వారి కోసం ప్రజలను ఉద్యోగాల్లోకి చేరాలని పిలుపులించినటువంటి, మత సంస్థలను స్థాపించినటువంటి సావర్కర్ లాంటి వారి ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ దేశ యువతలో స్ఫూర్తినిచ్చినటువంటి కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్వకుల్లా ఖాన్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై మేధావులపై ఉపాధ్యాయులపై ఉందని అందుకు సిద్ధం కావాలని అన్నారు లేకపోతే ప్రజలు మూఢత్వంలో మునిగి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి మరోసారి బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని కావున విప్లవ వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఏఐవైఫ్ గోనకొల్ కార్యదర్శి కాంపల్లి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ డిండి మండల కార్యదర్శి కళ్లెం సిద్దు,యండి ఆదిల్,నూతనగంటి ఆంజనేయులు,వెల్తూరి నాగార్జున్, వెంకటేష్,నవీన్,చంద్రయ్య,శ్యామ్,రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో – మతోన్మాదం పై యువత పోరాటానికి సిద్ధం కావాలి

-సిపిఎం కొండేటి శ్రీను

**నిడమానూరు మార్చి23.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నిడనూరు మండల కేంద్రంలో సోమవారం సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,సీఐటీయూ జిల్లా నాయకులు కోమాండ్ల గుర్వయ్యమాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడయ్యాడని వారన్నారు. 200 సంవత్సరాల బ్రిటీష్ పాలనలో దేశ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి చిన్నప్రాయంలోనే దేశం పట్ల



అమితమైన ప్రేమ గౌరవంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తన స్నేహితులతో కలిసి రహస్యంగా పోరాడారని వారన్నారు. కుటుంబానికి చదువులకు దూరమై, తనకు బంగారు భవిష్యత్తు ఉన్నప్పటికీ వాటన్నిటిని కాదని దేశం కోసం పోరాడే అమరుడైన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అని ఈరోజు స్వాతంత్రం కోసం పోరాడిన అమరుల్లో భగత్ సింగ్,రాజుగురు, సుఖదేవ్ ఉన్నారని వారికి సందర్భంగా జోహార్లు అర్పించారు. దేశం పట్ల భగత్ సింగ్ కి ఉన్న దేశభక్తి నేటి విద్యార్థి యువజనలకు ఆదర్శనీయమని వారన్నారు. దేశం కోసం వీరమరణం పొందిన నాటి వీరుల చరిత్రలను నేటి తరానికి తెలియకుండా మనువాదులు కుట్రలు చేస్తున్నారని, చరిత్రను చరిత్రగానే నేటి తరాలకు అందించాలని వారు అన్నారు. స్వాతంత్ర సమరయోధులను చరిత్రను వక్రీకరించే వారి పట్ల ప్రజల్లో ప్రభుత్వం గా ఉండే తగిన బుద్ధి చెప్పాలని వారు సందర్భంగా కోరారు కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లికాంటి చంద్రశేఖర్, కోరే రమేష్, వేంపటి మహేష్, బొడ్డు లింగయ్య, వర్షిత్, కోమాండ్ల ఆంజనేయులు, విష్ణు, మధు, వెంకన్న, వింజమూరి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణుల ముందస్తు అరెస్టు




**ఆమనగల్లు, మార్చి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీజేపీ శ్రేణులను అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ 'చలో అసెంబ్లీ' పిలుపు నేపథ్యంలో సోమవారం తెల్లవారు జామున ఆమనగల్లు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి చర్యలతో తమ ఉద్యమాలను అణిచివేయలేరని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహా, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, మున్సిపల్ జనరల్ సెక్రటరీ గజ్జె నందు, శ్రీకాంత్ సింగ్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలకు నివాళులుగా సీఐటీయూ సమక్షంలో రక్తదాన శిబిరం





**కరీంనగర్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ముకుంద్ లాల్ మిశ్రా భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆనాడు భగత్ సింగ్ దేశం కోసం ప్రాణం అర్పిస్తే, నేడు మేము సామ్రాజ్యవాదానికి బలైన వారికి మా రక్తాన్ని అందిస్తున్నాం" అని నేతలు తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముకుంద్ రెడ్డి మాట్లాడుతూ, భగత్ సింగ్ బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి దేశ ప్రజలను ఒక్కతాటిపై నిలిపాడు. ఆయన ఇచ్చిన ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదం కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చింది. నేడు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచంపై ఆధిపత్యం ప్రదర్శిస్తూ యుద్ధాలు, విధ్వంసాలు చేస్తోంది. అలాంటి పరిస్థితుల్లో భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి దేశానికి అత్యవసరం అని అన్నారు.

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, భగత్ సింగ్ సామ్రాజ్యవాదం ప్రమాదాన్ని అప్పుడే హెచ్చరించాడు. ఒక మనిషి మరొక మనిషిని, ఒక దేశం మరొక దేశాన్ని దోచుకోవడమే సామ్రాజ్యవాదం. నేడు అమెరికా అదే విధంగా ప్రపంచ పోలీసులా వ్యవహరిస్తోంది. భగత్ సింగ్ కోరుకున్నది సామ్యవాద విప్లవం, వర్గ రహిత సమాజం అని పేర్కొన్నారు.

భగత్ సింగ్ మతతత్వం, మతోన్మాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని నేతలు గుర్తుచేశారు. మతం వ్యక్తిగతం, కానీ మతతత్వం మన శత్రువు. కులం, మతం పేరుతో వివక్షత, దౌర్జన్యాలు నేటికీ కొనసాగుతున్నాయి. మతోన్మాదం వలసవాదం కంటే ప్రమాదకరమని భగత్ సింగ్ అప్పుడే హెచ్చరించాడు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మడిపెల్లి మహేందర్, కోశాధికారి రాజేశం, హరిత బయో ప్రొడక్ట్స్ యూనియన్ అధ్యక్షుడు రాగుల తిరుపతి, శాతవాహన యూనివర్సిటీ యూనియన్ అధ్యక్షుడు ముల్కల దేవేందర్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయికి చికెన్ ధరలు!




- కిలో ధర రూ.400కు చేరువలో..
- సామాన్యుడు కొనలేని పరిస్థితి

### ఇంతటి ధర ఎప్పుడూ చూడలేదు

చికెన్ ధరలు ఇంతలా పెరగడం నేను ఎప్పుడూ చూడలేదు. కిలో రూ.200 ఉంటేనే సామాన్యులు ఆలోచించి కొన్నారు. ఇప్పుడు కిలో రూ.400 వరకు చేరడంతో అసలు కొనడం లేదు. దీంతో చికెన్ సెంటర్లకు గిరాకీ తగ్గింది. ఇప్పట్లో చికెన్ ధరలు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు.

**అండేకార్ రాజు, చికెన్ సెంటర్ నిర్వాహకుడు, ఆమనగల్లు**

**ఆమనగల్లు, మార్చి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** చికెన్ ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా నిలకడగా ఉన్న ధరలు ఒక్కసారిగా పెరగడంతో మాంసాహార ప్రియులు కొనలేకపోతున్నారు. మొన్నటి వరకు కిలో చికెన్ రూ.200 ఉండగా, ప్రస్తుతం రూ.350వరకు పెరిగి రూ.400కు చేరువలో ఉంది. బాయిలర్ లైవ్ కోడి రూ.212 వరకు ఉంది. గడిచిన పదేళ్లలో ఇదే రికార్డు స్థాయి ధర కాగా.. సామాన్యులు కొనేందుకు రాకపోవడంతో చికెన్ సెంటర్లు వెలవెలబోతున్నాయి. వేసవి తాపం పెరగడంతో ఫారాల్లో కోళ్ల మరణాల రేటు పెరిగిందని, మార్కెట్ కు సరఫరా గణనీయంగా తగ్గినట్లు చికెన్ సెంటర్ల నిర్వాహకులు అంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా కోళ్లు సరిగ్గా మేత తినక ఆశించిన స్థాయిలో బరువు పెరగడం లేదని, సాధారణంగా 2.5కేజీలు ఉండాల్సిన కోడి ప్రస్తుతం 1.5 కేజీల వరకే ఉంటోందని పౌల్ట్రీ రైతులు చెబుతున్నారు. అలాగే రంజాన్ మాసం కావడంతో చికెన్ కు డిమాండ్ విపరీతంగా పెరిగిందని చెప్పొచ్చు. ఇటు మటన్ ధరలు కూడా కిలో రూ.800 నుంచి రూ.1,000 ఉండగా... చికెన్ ధర కిలో రూ.400 వరకు చేరువ కావడంతో సామాన్యులు, మాంసాహార ప్రియులు ఆదివారం వస్తే చాలు కొనేందుకు జంకుతున్నారు. కోడి గుడ్ల ధరలు (ఒక్కటి రూ.5) మాత్రం అందుబాటులో ఉన్నాయి.



# మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం

**- ఛైర్మన్ పత్యనాయక్**



**ఆమనగల్లు, మార్చి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పార్టీలు పక్కనపెట్టి మన మున్సిపాలిటీని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆమనగల్లు మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు గుర్రం గుట్ట కాలనీలో సందర్శించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మరిన్ని నిధులను తీసుకొచ్చి మున్సిపాలిటీలో కావాల్సిన మౌలిక వసతులను కల్పించుకుందామన్నారు. ఆయన వెంట దేరంగుల వెంకటేష్, వరికుప్పల గణేష్, నిరంజన్, శ్రీను, విమలమ్మ మున్సిపల్ ఆఫీసర్ రమేష్ సిబ్బంది మరియు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి




**మానుకోట, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకోక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పేపర్ క్రాఫ్ట్ అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు పేపర్లను వినియోగించి ప్రతిరోజు ఉపయోగించే పర్యావరణహిత వస్తువులను తయారు చేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, "పర్యావరణానికి మేలు కలిగించే వస్తువులను తయారు చేసి, ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమాన్ని ఎకోక్లబ్ కోఆర్డినేటర్ జూపూడి అనిల్‌కుమార్ పర్యవేక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాసులు, అధ్యాపకులు బి. శ్రీనివాస్, డాక్టర్ వి. సాంబశివరావు, ఏ. అన్నపూర్ణ, డాక్టర్ బి. హాతిరామ్, డాక్టర్ కాశీంషా, ఎం. సుమన్, యం. వీరు, డాక్టర్ కే. సుమలత, డాక్టర్ పి. ఉపేందర్, జే. యాకయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సీఐ కి ఘన సన్మానం




**ఆమనగల్లు, మార్చి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ను సోమవారం మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ పూలమొక్క అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పట్టణంలో అందరు కలిసిమెలిసి ఉండాలని, శాంతిభద్రతలకు అందరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. ఆన్‌లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవ్వరైనా అనుమాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## 24న ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



**ఆమనగల్లు, మార్చి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఈనెల 24న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అబ్దుల్లాపూర్మెట్ మండలం లష్కర్ గూడ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమనగల్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి, పిఆర్ఓ ఎంఏ పాష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య ఆరోగ్య శిబిరాన్ని యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందంచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ శిబిరంలో మధుమోహ పరీక్షలు రక్తపోటు పరీక్షలు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. శిబిరాన్ని పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకొని సద్వినియోగపరచుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, పిఆర్ఓ పాషా కోరారు.

## ప్రీతం కు శుభాకాంక్షలు తెలిపిన అశోక్



**అమనగల్లు, మార్చి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం జన్మదినం సందర్భంగా సోమవారం కడ్తాల్ మండల ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అశోక్ ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**ఆమనగల్లు, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన కళ్యాణ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంచుకొండ జగదీష్ సోమవారం కళ్యాణ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, అధైర్యపడొద్దని, అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ సర్పంచ్ సాలయ్య, శంకర్ నాయక్, చంద్రు నాయక్, బన్నె శేఖర్, వెంకట్ రెడ్డి, జంగా చారి, ప్రశాంత్, మల్లేష్, రాకేష్, వీరేష్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీడిడి మినిస్టీరియల్ ఫోరం డైరీ నీ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ..

- ఉద్యోగులందరికీ ఉపయోగపడేలా ఎస్సీడిడి డైరీ
-ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ వెక్కిరాల..
- ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి డైరీని రూపొందించిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణకు ధన్యవాదములు
- ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కొల్లి లత...







**ఖమ్మం,మార్చ్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్ డైరీ 2026 ను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ఐ.ఏ.ఎస్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కొల్లి లత మాట్లాడుతూ సంఘము ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే డైరీని ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని వెలువరించడం వెనుక ఎంతో శ్రమ ఉందని, ఇందుకోసశీ అహర్నిశలు శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ కు ధన్యవాదములు తెలియజేసారు.

ఇందులో ఉద్యోగులకు సంబందించిన సర్వీస్ మ్యాటర్స్, జీవోలు ఎన్నో ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవా లని ఆమె కోరారు.

సంఘం కొరకు పని చేస్తే గుర్తింపు, గౌరవం లభిస్తాయని అన్నారు. అంతేకాక ఆత్మ సంతృప్తి లభిస్తుందని అన్నారు.

ఎస్సీడిడి స్టాప్ అసోసియేషన్ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ కన్వీనర్, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకుడు మరియు ఖమ్మం జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెక్కిరాల మాట్లాడుతూ అందరికి ఉపయోగపడేలా డైరీ ని అచ్చు వేయించటం ఎన్నదగిన అంశమని, ఎంతో అందంగా తీర్చిదిద్దిన డైరీ చూడముచ్చట గా ఉందని కొనియాడారు.

ఒక్క వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కే కాకుండా, మిగతా ఉద్యోగుల అందరికీ ఉపయోగపడేలా డైరీ ని రూపొందించడం కొనియాడదగ్గ అంశమని శ్రీనివాస్ వెక్కిరాల అభినందించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లత సూర్యాపేట నుండి వచ్చి డైరీ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న తీరు ఆమెకు యూనియన్ పై ఉన్న నిబద్దత ను తెలియజేస్తున్నదని శ్రీనివాస్ వెక్కిరాల పొగడ్తలతో ముంచెత్తారు.

ఈ కార్యక్రమంలో స్టాప్ అసోసియేషన్ రాష్ట్ర సలాదారులు యం.డి.రహీముద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.డి.అస్లాం ఖాన్, ఖమ్మం ఉప సంచాలకుల కార్యాలయం సీనియర్ అసిస్టెంట్లు వేముల శంకర్, జూనియర్ అసిస్టెంట్లు యం.డి. ఫాతిమా ఫర్వీన్, టి.వెంకటేశ్వర్లు, యం.విజయలక్ష్మి, కే.రమ్య, పి.రాకేష్ , రంగు రమ, ఎస్.రవి. డి.ఈ.ఓ ఎస్.కళ్యాణ్, సునీత, సీతారాములు, శ్రీనివాస్, వినోద్ తదితరులు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## శ్రీరాముడు లోకానికి ఆదర్శనీయుడు

### -- మానుకోటలో వసంత నవరాత్రి మహోత్సవాలు



**మానుకోట, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానుకోట శ్రీరామాలయంలో జరుగుతున్న 68వ శ్రీ సీతారామ వసంత నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాలలో భాగంగా సోమవారం ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. "ఆదర్శ జీవన భాష్యం -- రామాయణ పాత్రల పరిమళం" అనే అంశంపై గోవర్ధన శ్రీనివాసమూర్తి భక్తులకు ప్రవచనం అందించారు. శ్రీరాముడు లోకానికి ఆదర్శనీయుడని, రామకావ్యం అత్యంత మధురమైనదని, రామాయణాన్ని మించిన మహాగ్రంథం విశ్వంలో లేదని ఆయన పేర్కొన్నారు. శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుడు వంటి పాత్రల ఆదర్శ గుణాలను వివరించారు. ధర్మనిష్ఠ, పితృవాక్య పరిపాలన, నిస్వార్థ భక్తి, సహనం, కర్తవ్యనిబద్ధత వంటి విలువలను మన జీవనంలో ఆచరించాల్సిన అవసరాన్ని హృదయాన్ని తాకే రీతిలో వివరించి భక్తులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రవచనాన్ని ఆస్వాదించారు. మహోత్సవాలు రాబోయే రోజుల్లో కూడా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## యువత భగత్‌సింగ్ త్యాగాన్ని స్మరిస్తూ ముందుకు సాగాలి



**మహబూబాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భగత్‌సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక వీరభవన్ నుండి భారీ కటౌట్‌తో కాగడాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి, ఏఐఎస్ఎఫ్--ఏఐవైఎఫ్ జిల్లా నేతలు వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్ మాట్లాడుతూ, "భగత్‌సింగ్ దేశం గర్వించదగ్గ మహానేత. ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించాలి. పార్లమెంట్ ఆవరణలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలి" అని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో యవ్వన ప్రాయంలోనే ఉరికోయ్యాల సైతం ముద్దాడిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు. యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యా శ్రావణ్, చింతకుంట్ల వెంకన్న, కేదాసు రమేష్, వంకాయలపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన సీతక్క, ఉమా మురళీ నాయక్



**మహబూబాబాద్, మార్చి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పితృవియోగం పట్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది. జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల కన్నుమూయడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం ముచ్చర్లకు చేరుకున్న మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబం ధైర్యంగా ఉండాలని వారు కోరారు. ఈ పరామర్శలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, కార్పొరేటర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని లచ్చ నాయక్ సేవలను స్మరించారు. గ్రామానికి వచ్చిన ప్రతి ఒక్కరూ హుస్సేన్ నాయక్ పట్ల తమకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.